# నిఘా-9

ఎడిటర్ : కాళ్ల అప్పారావు
సెల్ నెం. : 934631 3747


## ప్రజల మనస్సులు గెలుచుకున్న కంచర్ల అచ్యుతరావు జన్మదిన ప్రత్యేక సంచిక

తేది
1-7-2008




వ్యక్తిత్వ విజేత ... జన హృదయాధినేత ...


# కంచర్ల అచ్యుతరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు

- సాయిరాం సేవా సమితి, ఆరిలోవ, విశాఖపట్నం

సెటైర్ సెంటర్





కంచర్ల అచ్యుతరావు రాజకీయాల్లోకి వస్తున్నారని ... మీరు మరీ ఇలా దిగులుగా కూర్చోవడం ఏం బాగాలేదు సార్ ...



# సాయిరాం సేవా సమితి

## ఆరిలోవ, విశాఖపట్నం



### చేసిన సేవా కార్యక్రమాలు :

1. ఉచిత చీరలు పంపిణి (పేద మహిళలకు)
2. షిరిడి సాయిబాబా మందిరం నిర్మాణ కార్యక్రమము
3. చలివేంద్రములు ఏర్పాటు
4. కాలిపోయిన షీటు కవర్ల షాపు ప్రారంభము
5. పేద మహిళలకు వివాహము చేయుట
6. చలివేంద్రములు ఏర్పాటు (రెండవ విడత)
7. శ్రీరామ నవమి సందర్భముగా శ్రీరాముని కళ్యాణము చేయించుట.
8. ఉగాది సందర్భముగా 5,000 మందికి గొప్ప అన్నదాన కార్యక్రమము.
9. స్కూలు పిల్లలకు యూనిఫారంలు పంపిణి (అంబేద్కర్ బొమ్మ వద్ద మండల పరిషత్)
10. పేద మహిళకు వివాహము జరిపించుట.
11. బాలరాజు గారికి వెన్నెముక అపరేషను నిమిత్తము రూ. 50,000లు సహాయం చేయుట.
12. మే డే సందర్భముగా కనకదుర్గ ఆటోస్టాండ్ ప్రారంభము మరియు పులిహోర పంపిణి
13. కొడుకు యాక్సిడెంటు నిమిత్తము వైద్య ఖర్చులు నిమిత్తం తండ్రికి రూ. 10,000లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.
14. పోతులూరి వీరబ్రహ్మం గారి గుడికి రూ. 35,000/-లు విరాళము ఇవ్వడం జరిగింది.
15. గన్నబాబు నగరంలో ఉన్న చర్చి నిర్మాణము చేయుటకు ఆర్థిక సహాయము చేయడం జరిగింది.
16. చనిపోయిన కాటికాపరికి కర్మకాండ జరిపించి, అన్నదాన కార్యక్రమము చేయించడం జరిగింది.
17. జైలులో ఉన్న ఓ రిమాండ్ ఖైది జన్మనిచ్చిన బిడ్డకు ఘనంగా బారశాల జరిపించడం జరిగింది.
18. సెంట్రల్ జైలులలో బోర్ వేయించి మోటార్ ఏర్పాటు చేయించడం జరిగింది.
19. జైలులో మహిళా ఖైదీలకు చీరలు పంపిణి చేయడం జరిగింది.
20. సెంట్రల్ జైలులో ఖైదిల వినోదం నిమిత్తము నాలుగు 21 ఇంచ్స్ కలర్ టీవిలు ఏర్పాటు, మరియు ఖైదీలందరికి భోజనం నిమిత్తం రూ. 10,000/-లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.
21. వికలాంగులకు, వితంతువులకు బడుగు బలహీన వర్గాల వారికి ఉచిత బియ్యం పంపిణి చేయించుట. (నెలకి 5 కెజీలు శాశ్వతపదకం)
22. మహిళలకు జీవనోపాదినిమిత్తము "చేయూత" అను కుటీర పరిశ్రమలు ప్రారంభించడం జరిగింది.
23. దీనదయాల్ పురమున 20 మందికి గర్భిణీ స్త్రీలకు సీమంతము చేయించి మరియు 16 మందికి బాలింతలకు మొత్తము 36 మంది స్త్రీలకు 5 కెజీలు బియ్యం, చీరలు పంపిణి
24. శ్రీహరి నగర్‌లో రాజవేణుగోపాల స్వామి దేవాలయం వార్షికోత్సము కళ్యాణము జరిపించుట, ఊరేగింపు, 2000 మందికి అన్నదానము, 100 మందికి చీరలు పంపిణి కార్యక్రమము జరిపించుట.
25. లక్ష్మినగర్‌లో గల జయదుర్గ ఆలయ ప్రతిష్ట.. మరియు 3000మందికి అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది..
26. ఉమా మల్లికార్జున ఆలయములో (గవర్నమెంటు హాస్పటల్ వద్ద) వార్షికోత్సవ పండగలో పాల్గొనడం జరిగింది.
27. ఆరిలోవలో 1,2,3 వార్డులలో నీటి ఏర్పాటు నిమిత్తము వాటరు టాంకులు ఏర్పాటు చేయడం జరిగింది.
28. వాటర్ టాంక్‌లో పడిచనిపోయిన 9సం॥ల పాప యొక్క కర్మకాండ చేయించి అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది.
29. కిరోసిన్ స్టావ్ పేలి కాలు చేతులు, చాతి మెడ వరకు మొత్తము కాలిన శ్రీవేలి అను మహిళకు వైద్యం నిమిత్తము సర్జరీనిమిత్తము ఆర్థిక సహాయము చేయించడం జరిగింది.
30. ఇద్దరు వికలాంగుల కూతుర్లు ఉన్న ఏ ఆధారాలు లేని మహిళకు జీవనోపాధి నిమిత్తము కిరాణా షాపు ప్రారంభించి వారిని ఆదుకోవడం జరిగింది.
31. పేద విద్యార్థులకు చదువు నిమిత్తము కాలేజిలకు, స్కూల్సుకి ఫీజులు నిమిత్తము, పుస్తకములు నిమిత్తము ఆర్థిక సహాయం చేయడం జరిగింది.
32. యువకులకు క్రీడలు ప్రోత్సహము నిమిత్తము క్రికెట్ కిట్లు అందించడం జరిగింది.
33. టి.ఐ.సి. పాయింట్ వద్ద శ్రీను అనే చనిపోయిన వ్యక్తికి కర్మకాండ నిమిత్తము రూ. 1000/-లు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

**కంచర్ల అచ్యుతరావు**
వ్యవస్థాపక అధ్యక్షులు, సాయిరాం సేవా సమితి

Printed, Published and Owned by Kalla Appa Rao, Published at D.No. 19-36/1, Denadayapuram, Chinagadhili, Visakhapatnam - 40 (A.P.)
Printed at Vinay Offset Printers, D.No. 30-6-40, Beside Premasamajam, Dabagardens, Visakhapatnam - 20 (A.P.). Editor: Kalla Appa Rao


# సాయిరాం సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాల చిత్రమాలిక



సెంట్రల్ జైలులో ప్రసవించిన మహిళా ఖైదీ బిడ్డకు
బారసాల నిర్వహిస్తున్న కంచర్ల అచ్యుతరావు




సెంట్రల్‌జైలులో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న
సాయిరాం సేవా సమితి అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు




సెంట్రల్ జైలులో ఖైదీల సౌకర్యార్థం అధికారుల విన్నపంపై
బోరింగ్ వేయిస్తున్న కంచర్ల అచ్యుతరావు




సెంట్రల్ జైలులో ఖైదీల వినోదం నిమిత్తం టీ.వి.లు
బహూకరిస్తున్న కంచర్ల అచ్యుతరావు



23-04-08 నాడు మండల ప్రాథమిక పాఠశాలలో
స్కూలు యూనిఫారంలు పంచుతున్న కంచర్ల అచ్యుతరావు




గర్భిణీ స్త్రీలకు సాయిరాం సేవా సమితి ఆధ్వర్యంలో
సీమంతము చేస్తున్న కంచర్ల అచ్యుతరావు




కార్మికుల దినోత్సవం నాడు వృద్ధులకు సహాయం చేస్తున్న
కంచర్ల అచ్యుతరావు సోదరులు




సాయిరాం సేవా సమితి ఆధ్వర్యంలో సెంట్రల్‌జైలులో
మహిళలకు చీరలు పంచుతున్న కంచర్ల అచ్యుతరావు



5-6-08 నాడు మహిళా అభివృద్ధి నిమిత్తం 'చేయూత'
అనే చిన్న పరిశ్రమను ఏర్పాటు చేసిన కంచర్ల అచ్యుతరావు



6-3-08 నాడు వృద్ధ మహిళలకు చీరల పంపిణీ
కార్యక్రమం నిర్వహిస్తున్న కంచర్ల అచ్యుతరావు




31-3-08నాడు పేద అమ్మాయికి
వివాహం చేస్తున్న సాయిరాం సేవా సమితి సభ్యులు



వీరబ్రహ్మం ఆలయ నిర్మాణం నిమిత్తం 35 వేలు
ఆర్థిక సహాయం అందిస్తున్న కంచర్ల అచ్యుతరావు



బాలింత స్త్రీలకు బియ్యం, చీర, జాకెట్టు, పసుపు,
కుంకుమ, గాజులు అందజేస్తున్న కంచర్ల



వృద్ధ మహిళలకు సహాయం చేస్తున్న
సాయిరాం సేవా సమితి సభ్యులు



దుర్గాబజార్‌లో ప్రేమజంటకు వివాహ సమయంలో దుస్తులు,
తాళిబొట్టు అందజేసిన సాయిరాం సేవా సమితి
సభ్యులు

సంపాదకీయం

# నిఘా-9

సామాజిక రాజకీయ నేర పరిశోధనాత్మక మాసపత్రిక

## ప్రజల సంక్షేమం కోరుకునేవారే రాజకీయ నాయకత్వానికి అర్హులు




కాళ్ల అప్పారావు
సంపాదకులు

ప్రజల్లో చైతన్యం వచ్చింది. రాజకీయాలపై ఓ మంచి అవగాహన ఏర్పడింది. ప్రజలను మభ్యపెట్టి కోటర్ బాటిల్, బిర్యాణి పేకెట్, ఇచ్చి ఓట్లు దండుకుని కోట్లు గడిద్దామనుకునే రాజకీయ నాయకులకు కాలం చెల్లింది. ఇందుకు కారణం... ప్రజల్లో అక్షరాస్యత పెరగడమేనని చెప్పవచ్చు. తాతల, తండ్రుల కాలంలోని ప్రజల మనోభావాలు ఒకలా ఉంటే... ఈతరం వచ్చేసరికి ప్రజల్లో ముఖ్యంగా మహిళలు, యువకుల్లో రాజకీయ చైతన్యం రోజురోజుకూ పెరుగుతుంది. ఈ మార్పును గమనించే అన్ని రాజకీయ పార్టీలు తమ పంథాను మార్చుకొని 'అర్హత లేనివాళ్లకు' సీట్లు ఇవ్వడం తగ్గించి ప్రజల్లో ఇమేజ్ ఉన్న వ్యక్తులకే సీట్లు ఇవ్వడం ప్రారంభించి, కాలానికి అనుగుణంగా తాము మార్పును ఆహ్వానిస్తున్నామని, రాజకీయాల్లోకి మచ్చలేని మంచి మనుష్యులను, ప్రజాసంక్షేమం కోరే వ్యక్తులను తమ వంతు ప్రయత్నంగా తెరపైకి తీసుకువస్తున్నామని అనేక సందర్భాల్లో నిరూపించుకోవడానికి ప్రయత్నించాయి, ఇంకా ప్రయత్నిస్తున్నాయి. ఇది మంచి ప్రయత్నం, నిసార్థబుద్ధితో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ... ప్రజా సంక్షేమమే తన ఆశయంగా జీవిస్తూ సేవాకార్యక్రమాలు చేస్తున్న వ్యక్తులు ఎంతో మంది మన సమాజంలో ఉన్నారు. తమదైన శైలిలో తమ సొంత నిధులతో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తూ... ప్రజలచే ముఖ్యంగా మహిళల, యువకుల, విద్యావేత్తల మన్ననలు పొందుతున్న నాయకత్వ లక్షణాలు గల యువకులు ప్రస్తుత తరుణంలో మనకు అనేకులు కనిపిస్తున్నారు. వారితో ఎవరికి ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయో... వారిలో ఎవరికి ప్రజా సంక్షేమం పట్ల, సేవాకార్యక్రమాల పట్ల అవగాహణ ఉందో పూర్తిగా తమ స్థాయిలో సర్వే చేయించుకుని అటువంటి యువకులకు రాజకీయ నాయకత్వాన్ని అప్పగిస్తే ఆ రాజకీయ పక్షాలకు ప్రజల్లో మరింత మంచి పేరు రావడానికి అవకాశాలు ఉన్నాయి. ప్రజా సంక్షేమం కోరేవారు, నిస్వార్థబుద్ధితో ప్రజాసేవ చేస్తున్నవారు ఎవరో గుర్తించి వారికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ నాయకత్వం అప్పగించి రాజకీయాల్లో సమూలంగా మార్పును రాజకీయ పక్షాలు తీసుకురావల్సిన అవసరం ఎంతైన ఉంది. ప్రస్తుత రాజకీయ పార్టీలు, రంగంలోకి రాబోతున్న నూతన రాజకీయ నేతలు ఈ విషయమై ఆలోచన చేయవల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## కంచర్లతో ముఖాముఖి



ప్రతి ఒక్క మతశాఖలోను ఒకే చైతన్యం - ఒకే దైవం - పని చేస్తూండటాన్నిచూసేవాడు; ప్రతిదానిలోను దైవాన్ని చూసేవాడు; పేదల కోసం, బలహీనుల కోసం, బహిష్కృతుల కోసం, పీడితుల కోసం, ఈ లోకంలో ప్రతి ఒక్కరి కోసం కన్నీరు పెట్టేవాడు; పరస్పరం సంఘర్షించే మత శాఖలను సమాధానపరచడం, అద్భుత సామరస్యం కూర్చడం, బుద్ధికీ హృదయానికీ సంబంధించిన విశ్వజనీన మతాన్ని స్థాపించడం వంటి ఉదాత్తాశయాలను సంకల్పించే సునిశిత ప్రజ్ఞావంతుడు ఆవిర్భవించే సమయం ఆసన్నమయింది . . .

- స్వామి వివేకానంద

విశాఖపట్నం శివారు ప్రాంతాలైన ఆరిలోవ, చినగదిలి, పెదగదిలి, పరిసర ప్రాంతాల ప్రజలకు నిరంతరం తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు అందిస్తూ... తద్వారా యువతలో ఉత్సహాన్ని, ఉత్తేజాన్ని నింపుతూ, ఆ ప్రాంత ప్రజల ముఖ్యంగా మహిళల ఆదరణను అందుకొంటూ, తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు దూసుకుపోతూ ఎందరికో మార్గదర్శి అయ్యారు.

రోజు రోజుకు ఈ ప్రాంత ప్రజల్లో **అచ్యుత రావు**కు పెరుగుతున్న 'ఇమేజ్'ని చూసి ఆయన సేవా కార్యక్రమాలకు కొందరు మోకాలు అడ్డుపెడుతున్నారన్న వార్తలు వినిసిస్తున్న నేపధ్యంలో... కంచర్ల అచ్యుతరావుతో మా **నిఘా-9** ప్రతినిధి జరిపిన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇది! మాస్ ప్రజల మనస్సులు గెలుచుకున్న **కంచర్ల అచ్యుతరావు** మనస్సులో అసలు ఏముందో చూద్దాం పదండి...

**నిఘా-9 ప్రతినిధి :** ఇంత చిన్న వయస్సులో అంటే జీవితాన్ని ఎంజాయ్ చేయాలని అందరు అనుకునే వయస్సులో మీరు ఈ సేవా కార్యక్రమాల వైపు ఎలా ఆకర్షితులైనారు?

**కంచర్ల అచ్యుతరావు :** ఓ చిరునవ్వు... ఈ సేవాకార్యక్రమాలు అనేవి నా రక్తంలోనే ఉన్నాయి. మా తాతాగారు స్వర్గీయ కంచర్ల రామదాసు, మా తండ్రిగారు అడిగినవారికి లేదనకుండ ఎంతో మందికి సహాయం చేసేవారు. అలా చిన్నతనంలో మా రెండుతరాలకు చెందిన పెద్దలు చేసే దానదర్మలు దగ్గర నుండి గమనించడం వలన అనుకుంటా... నాతో కూడా సేవా భావం అరుదెంచింది.

**నిఘా-9 :** పక్కవాడు ఆకలితో అలమటిస్తూ... ఒక రూపాయి బన్నుకొని ఇవ్వమంటే... గన్నులాంటి చూపు చూసే మనుష్యులు ఉన్న ఈ రోజుల్లో మీరు మీ సొంత సొమ్ము ఎన్నో లక్షల రూపాయిలు సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారు... మరీ మీ కుటుంబ సభ్యుల నుండి వ్యతిరేకత రాలేదా?

**కంచర్ల :** మీకు ముందే చెప్పాను కదా... ఎదుటివారికి సహయపడడంలోనే మా కుటుంబం సంతృప్తిని పొందుతుంది. అది మా రక్తంలోనే ఉంది. ఎవ్వరం ఈ భూమిపై రెండు ఎభైలు బ్రతకం. ఆ మాటకు వస్తే... సంపూర్ణ ఆరోగ్యంతో ఒక్క ఎభై సంవత్సరాలు బ్రతికితే అదృష్టమే. అటువంటి జీవితాలు మనవి. కాబట్టి మనకు ఉన్నంతలో ఎదుటివారికి సహాయపడాలన్నదే నా ఆశయం, ఆకాంక్ష. సంపన్న కుటుంబంలో నుండి వచ్చిన నేను పేద ప్రజల అవసరాలను గమనిస్తూ... వారి అవసరాలను, సమస్యలను మా షిర్డిసాయి సేవా సమితి ద్వారా తీర్చడానికి సాయశక్తుల కృషి చేస్తున్నాను.

**నిఘా-9 :** ఈ మధ్య మీరు ఆరిలోవ, చినగదిలి, పెదగదిలి ప్రజల కోసం వాటర్ టెంకులు ప్రవేశ పెట్టి నిరంతరం ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది మీకు ఆర్ధిక భారం అనిపించడం లేదా ?

**కంచర్ల :** మమ్మటికి లేదు. ఇంతకు ముందు నేను చెప్పినట్టుగానే పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం ఎంతటి ఇబ్బందినైన తట్టుకోవడానికి సిద్దంగా ఉన్నాను.

**నిఘా-9 :** కొద్ది రోజుల క్రితం ఓ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త వెన్నెముక నెప్పితో బాధపడుతూ మంచం పట్టినప్పుడు ఆ పార్టీవారు స్పందిచకపోయినా... మీరు స్పందించి అతని చికిత్స నిమిత్తం రూ.50 వేలు అతనికి అందజేసినట్లు ఆరిలోవ పరిసర పాంత్ర పజ్రలు ఎంతో ఘనంగా చెప్పుకుంటున్నారు. దీనిపై మీ కామెంట్...

**కంచర్ల :** ఓ మనిషి ప్రాణం నిలబెట్టామన్న సంతృప్తి. మాషిర్డిసాయి సేవా సమితి ద్వారా రూ.50 వేలు ఆర్ధిక సహాయం అందుకున్నప్పుడు ఆవ్యక్తి కళ్ళల్లో కృతజ్ఞాతాభావంతో కనిపించిన కన్నీళ్ళు... నా కంట తడిపెట్టించాయి. కోట్లు ఖర్చుపెట్టినా రాని ఓ వింత అనుభూతికి నేను ఆరోజు లోనైయ్యాను.. ఇంతకంటే మనిషికి ఇంకా ఏంకావాలి. అందుకే ఆరోజు నుండి నా సేవా కార్యక్రమాలు ఇంకా ఉదృతం చేసాను.

**నిఘా -9 :** సెంట్రల్ జైల్లో ఆడశిశువుకు జన్మనిచ్చిన రిమాండ్ ఖైదీ బిడ్డకు మీ సేవా సమితి ద్వారా ఘనంగా బారసాల చేయడం ఎన్నో ప్రంశంసలకు నోచుకుంది. ఓ కొత్త ఒరవడికి నాంది పలికారు.. మీరు. అసలు ఈ ఆలోచన మీకు ఎలా వచ్చింది.

**కంచర్ల :** క్షణికావేశంలో చేసిన తప్పులకు అందర్ని దూరం చేసుకుని శిక్షను అనుభవిస్తున ఆడపడుచులు ఎంత ఆవేధన చెందుతారో మనకు తెలిసిన విషయమే. ఓ ఆడపడుచు బిడ్డకు జన్మనివ్వడం ఎంతో ముఖ్యమైన విషయమైతే... అందుకు సంబందించిన బారసాల, మొదటి జన్మదినం వారికి అంతే ముఖ్యంగా భావిస్తారు. ఆ ఉద్దేశంతోనే జైల్లో ఓ ఆడపడుచు మనస్సు ఆవేధన చెంద కూడదని, విషయం తెలిసిన వెంటనే అధికారులను సంప్రదించి జైల్లో ఆ వేడుక ఘనంగా చేసాము.

**నిఘా-9 :** ఆరిలోవ ప్రాంతంలో 450 మందికి స్త్రీలకు చీరలు పంపిణీ చేయడం, పేద మహిళల వివాహలకు తాళీబొట్టు, వస్త్రాలు అందజేయడం, పేద విద్యార్థులకి పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ అందించడం, క్రీడాకారులకి క్రీడా సామాగ్రీ సమకూర్చుడం, పండుగలు ఘనంగా జరిపించడం... ముఖ్యంగా మహిళ పురోగభివృద్ధికి వివిధ కార్యక్రమాలతో మీ దైన శైలిలో ముందుకు సాగడం... మొన్న మేడే నాడు మదర్ థెరిసా విగ్రాహం స్థాపించడానికి పూజా కార్యక్రమం... ఇలా ఎన్నో సేవా కార్యకమ్రాలతో ముందుకు దూసుకు పోతున్నారు, మీరు...రాజకీయంలోకి వస్తే ఇంకా మెరుగైన సేవలు ప్రజలకు అందించవచ్చు కదా. దీనిపై మీకామెంట్

**కంచర్ల :** ప్రజాసేవ చేయాలంటే పదవులే పరమావధి కాదు, అన్నది నా వ్యక్తిగత అభిప్రాయం. ప్రజలు కోరుకుంటే రాజకీయాల కోసం ఆలోచిస్తాగాని... నా వరకు మాత్రం నా దృష్టి అంతా ప్రజా సేవపైనే పెడుతున్నాను. మాతాతాగారు, మాతండ్రిగారు దాన దర్మాలు చేసారేగాని... ఎప్పుడు ఎవరి వద్ద ఏమీ ఆశించలేదు. నేను కూడా అంతే! ఎదుటి వారికి మా షిర్డిసాయి సేవా సమితి ద్వారా సాధ్యమైనంత వరకు సేవ చేయాలన్నదే నా అభిమతం.

- కె. శంకరరావు, విశాఖ ప్రతినిధి


# సాయిరాం సేవా సమితి రథసారథులు







శ్రీ కంచర్ల అచ్యుతరావు
వ్యవస్థాపక అధ్యక్షులు, సాయిరాం సేవాసమితి


## సాయిరాం సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాల చిత్రమాలిక



బాలాజీనగర్‌లో మదర్ థెరీసా విగ్రహ ప్రతిష్టకు శంఖుస్థాపన చేసిన సందర్భంలో కంచర్ల




పేదప్రజల సౌకర్యార్థం సాయిరాం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి పథకం ప్రారంభిస్తున్న కంచర్ల




కుటుంబసభ్యులతో ఆధ్యాత్మిక కార్యక్రమంలో కంచర్ల సోదరులు




సీతారామకళ్యాణం సందర్భంగా కుటుంబసభ్యులతో కంచర్ల



చలివేంద్రం ప్రారంభిస్తున్న సమయంలో కంచర్ల




కంచర్ల తన తండ్రి స్మారకార్థం ఏర్పాటు చేసిన వృద్ధమహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం



శరీరం కాలిపోయిన మహిళకు చికిత్స నిమిత్తం సహాయ సహకారాలందిస్తున్న కంచర్ల




అన్న సంతర్పణ కార్యక్రమంలో కంచర్ల



కాలిపోయిన సీటు కవర్ల షాపు యజమానికి తిరిగి షాపును నిర్మించి ఇచ్చిన కంచర్ల

# పరిమళించిన మానవత్వం



విశాఖపట్నంలో 1 నుండి 7 వార్డులలో ఇప్పుడు ఓ స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుని పేరే వినిపిస్తుంది. నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు, ముఖ్యంగా ఆడపడుచులు, ఇలా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్న వ్యక్తే కంచర్ల అచ్యుతరావు.

చెరగని చిరునవ్వును ఆభరణంగా ధరించి తన వద్దకు ఎవరు వచ్చినా వారి సమస్యలను తన సాయిరాం సేవా సమితి ద్వారా తీర్చదానికి కృషి చేయడం ప్రజల మనసులలో అచ్యుతరావుకు ఓ సుస్థిరస్థానాన్ని ఏర్పరిచింది.

ఎంతమందికి ఈ రకమైన మనస్సు వుంటుంది... డబ్బున్న ఎంతోమంది ఎంగిలి చేత్తో కాకిని త్రోలడానికే ఇష్టపడని ఈ రోజుల్లో తన స్వంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆదర్శప్రాయమైన జీవితాన్ని కంచర్ల అచ్యుతరావు తన స్వంతం చేసుకున్నారు.

వందల సంఖ్యలో స్కూలు పిల్లలకి యూనిఫారంలు అందచేయడం, వారిలో ఎవరైతే నిరుపేదలు వున్నారో వారికి ఫీజులు చెల్లించడం, వృద్ధ మహిళలకు 5 కేజీల బియ్యం పంపిణీ పథకం, మంచినీటి సదుపాయం సరిగ్గాలేక ఇబ్బంది పడుతున్న ఆడపడుచుల అభ్యర్ధన మేరకు లక్షలాది రూ॥లు ఖర్చుపెట్టి వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని అందించడం ... ఆరిలోవలో సాయిబాబా దేవాలయ నిర్మాణం ... ప్రమాదానికి గురైన ఓ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తకు చికిత్స నిమిత్తం రూ॥ 50 వేలు సహాయం అందించడం ... ఆరిలోవ గాంధీనగర్ ప్రాంతంలో గల వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధికి సహాయం అందించడం ... అగ్నిప్రమాదంలో శరీరం పూర్తిగా కాలిపోయిన మహిళకు వైద్య సహాయం అందిస్తానని చెప్పడం ... సెంట్రల్ జైలులో ఆడఖైదీ బిడ్డకు బారసాల ఘనంగా జరిపించి, ఆడఖైదీలకు చీరలు పంచి పెట్టడం, ఖైదీల సౌకర్యార్థం బోరింగు వేయించడం ... జైలు అధికారుల విన్నపం మేరకు అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడేలా ఓ రవాణా వాహనాన్ని సమకూర్చి ... ఇంకా ఏమైనా అవసరమా అని అధికారులను చెరగని చిరునవ్వుతో ప్రశ్నించడం కంచర్ల అచ్యుతరావుకే సాధ్యమని చెప్పవచ్చు.

సమాజంలో ఎన్నో విధాలుగా సమస్యలను ఎదుర్కొంటున్న ఆడపడుచులకు 'చేయూత' అనే కార్యక్రమం ద్వారా కుటీరపరిశ్రమలు స్థాపించి, వారు తమ కాళ్ళపై తాము నిలబడటానికి ఎన్ని లక్షల రూపాయలు ఖర్చైనా పరవాలేదని ఏర్పాట్లు చేయడంతో ఆడపడుచులు ఎంతో ఆనందంతో ఉన్నారు. 'మా జీవితాల్లో వెలుగులు నింపబోతోన్న కంచర్ల అచ్యుతరావు మా దృష్టిలో దేవుడు బాబూ' అని అంటున్నప్పుడు వారి కళ్ళల్లో సుడులు తిరుగుతున్న ఆనంద భాష్పాలు మాకు స్పష్టంగా కనిపించాయి. పేద గర్భిణీ స్త్రీలకు సీమంతం జరిపించడం అనే వినూత్న కార్యక్రమానికి స్వీకారం చుట్టి ఆడపడుచుల చల్లని దీవెనలు తన స్వంతం చేసుకున్నారు కంచర్ల.

అనేకమందికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటమే కాకుండా ... తనను నమ్ముకుని వున్న సాయిరాం సేవా సమితి సభ్యుల కోసం గృహనిర్మాణ పథకం లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచిస్తున్నానని మాతో చెప్పటం కంచర్ల నిర్మలమైన మనసుకు నిదర్శనం.

సాయిరాం సేవా సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలు నిజమేనా ? కంచర్ల అచ్యుతరావు అనబడే ఆ సంస్థ అధినేత ఎంతవరకు ప్రజలకు మంచి చేసారు అన్న కోణంలో పరిశోధనాత్మక సర్వే నిర్వహించిన నిఘా-9 బృందానికి అనేక ఆసక్తికరమైన అంశాలు తెలిసాయి. సాయిరాం సేవా సమితి ద్వారా ఎవరైతే సహాయం పొందారో వారే కాకుండా, ప్రతి ఒక్కరూ కంచర్ల సేవా కార్యక్రమాలను ఎంతగానో అభినందించారు. 'మేము ఓట్లు వేసి గెలిపించినవాళ్ళు ముఖం చాటు చేస్తే ... ఆ బాబే మా బాగోగులు చూస్తున్నారు ... ఇటువంటి మంచి మనిషి భవిష్యత్తులో ఏ కార్యక్రమం చేసినా మేము ఆయన వెంటే వుంటాం' అని చెప్పటం ప్రజల్లో అచ్యుతరావుకు వున్న ఇమేజ్ ఏమిటో తెలియజేసింది.

ముఖ్యంగా ఆడపడుచులు మా ప్రతినిధి బృందం ముందుకు వచ్చి కంచర్ల అచ్యుతరావు తమ అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలు వివరిస్తూ... ఆయన్ని పొగడ్తలతో ముంచెత్తిన విధానం చూస్తుంటే... కంచర్ల అచ్యుతరావు భవిష్యత్తులో ఏ కార్యక్రమం చేసినా ప్రజాదరణ 'ఖాయం' అనిపిస్తుంది.

- ఎస్. సత్యనారాయణరెడ్డి
(నిఘా-9 ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి, సర్వే బృందంలో సభ్యుడు)

# కంచర్ల అచ్యుతరావు గారి సేవా

రాజనీతి శాస్త్రవేత్త అరిస్టాటిల్ ఒక సందర్భంలో ఇలా అన్నారు. డబ్బున్న ప్రతివారికీ మనస్సు వుండదు. మనస్సున్న ప్రతివారికీ డబ్బు వుండదు. ఆలోచిస్తే సామాన్యంగా కనిపించే ఈ మాటల వెనుక ఎంతో అర్థం మనకు కనిపిస్తుంది. డబ్బుతో పాటు దయాగుణం ఉన్నవారు అరుదని ఆ మహానుభావుని అభిప్రాయం. ఇది ముమ్మాటికీ నిజం.

కంచర్ల అచ్యుతరావు అనే ఓ స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుని గురించి సర్వే నిర్వహించిన నిఘా-9 బృందానికి ఎన్నో ఆసక్తికరమైన విషయాలు తెలిసాయి. ఎవరీ కంచర్ల ... ఈయన చేస్తున్న కార్యక్రమాలు నిజమేనా ... అన్న నిఘా-9 ప్రశ్నకు ప్రజా స్పందన అనూహ్యంగా వచ్చింది. ఆయన సహాయం పొందిన ప్రతి ఒక్కరూ మా దృష్టిలో ఆయన దేవుడు బాబూ అంటూ కృతజ్ఞతతో కూడిన ఎన్నో విషయాలు నిఘా-9 కు చెప్పడానికి పోటీ పడడం మా బృందానికి ఎంతో ఆశ్చర్యాన్ని కలుగజేసింది. అతి తక్కువ కాలంలో ప్రజల గుండెల్లో తనకంటూ ఓ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న కంచర్ల అచ్యుతరావు నిజంగా ఎంతో అభినందనీయులు.

\- ఎడిటర్



బోనెల పైడమ్మ అనే నేను కాటికాపరిగా దుర్గాలమ్మ గుడి ప్రాంతంలో నివసిస్తున్నాను. నా భర్త చనిపోయి, దిక్కుతోచని పరిస్థితిలో నేను ఉన్నప్పుడు అచ్యుతరావుగారు స్పందించి మొత్తం కార్యక్రమం చేసి నన్ను ఆదుకున్నారు. ఇప్పటికీ ప్రతి నెలా 5 కేజీల ఉచిత బియ్యం ఇస్తున్నారు. నా దృష్టిలో ఆయన దేవుడు.



దుర్గాబజార్ పరిసరప్రాంతాలలో నివసిస్తున్న మా మహిళలకు సాయిరాం సేవా సమితి అచ్యుతరావు గారు అనేక సేవలు అందిస్తున్నారు. ఆయన స్వంత నిధులతో పేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తుండటం మా మహిళలు అందరం ఆయన అభినందనలు తెలియజేస్తున్నాం.



సాయిరాం సేవాసమితి అచ్యుతరావు గారు మా స్కూలు పిల్లలకి యూనిఫారంలు ఇచ్చి సహకరించారు. ఇటువంటి దాతలు మరింతగా ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే పేద విద్యార్థులు చదువుకుని జీవితంలో పైకి రావడానికి అవకాశం వుంటుంది.

\- మండల ప్రాథమిక పాఠశాల బోధనా సిబ్బంది, పార్వతీనగర్.



నీలాసుందరనగర్‌లో నివాసముంటున్న మాకు సాయిరాం సేవా సమితి వారు ముందుకు వచ్చి శ్రీ సాయిబాబా దేవాలయాన్ని నిర్మించడానికి ప్రణాళికను సిద్ధం చేయడం మా ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. మహిళల పురోగాభివృద్ధికి 'చేయూత' పథకం లాంటి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న వారి వెంట మేము ఎప్పడూ వుంటాం.



నా పేరు సత్తిబాబు. మా దీనదయాల్‌పురంలో వున్న శ్రీశ్రీశ్రీ పైడిమాంబ ఆలయం అభివృద్ధికి అచ్యుతరావు గారు ఎంతో సహకరించారు. అలానే, మా ఏరియా మహిళలకు చీరలు, బియ్యం పంపిణీ చేయడమే కాక, చేయూత లాంటి పథకాల ద్వారా, వారి పురోగాభివృద్ధికి తోడ్పాటు నందిస్తున్నారు.



బి.మన్మధరావు అనే నేను నీలాసుందరనగర్‌లో శ్రీ సాయిబాబా గుడి నిర్మాణం ప్రధాన సూత్రధారిని. ఈ గుడిని నిర్మించడానికి మేము ఎన్నో ఇబ్బందులు పడ్డాము. మా అదృష్టం కొద్దీ కంచర్ల అచ్యుతరావుగారు ముందుకు వచ్చి సుమారు రూ॥10 లక్షల అంచనా వ్యయంతో గుడి నిర్మాణానికి సిద్ధపడడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. భవిష్యత్‌లో ఆయన ఏ కార్యక్రమం చేసినా మేం ఆయన వెంటుంటాం.



మా గాంధీనగర్ స్కూలు పిల్లలకు ఆయన యూనిఫారంలు ఇస్తానని తగిన ఏర్పాట్లు చేస్తున్నందుకు సంతోషం. ఆయన చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఇటువంటి మంచి మనసు గల వారు ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు పేద ప్రజలకు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.


\- అరవ లక్ష్మి, మహిళా నాయకురాలు, టి.వి.లక్ష్మి, హెచ్.ఎమ్.



మా మహిళల అభివృద్ధికి సాయిరాం సేవా సమితి అచ్యుతరావు గారు ఎంతో తోడ్పాటును అందిస్తున్నారు. చేయూత పథకం ద్వారా మా కాళ్ళపై మేము నిలబడటానికి మంచి ప్రణాళికలను కూడా సిద్ధం చేయడం మాకు సంతోషంగా వుంది. మా పిల్లల చదువులకు కూడా ఆయన సహకారాన్ని అందిస్తున్నారు. ఉచితంగా నెలకు 5 కేజీలు బియ్యం మాకు ఇస్తూ మాకు తోడ్పాటు నందిస్తున్నారు.



టి.ఐ.సి. పాయింట్ వద్ద రామాలయం పరిసరప్రాంతంలో వున్న మహిళలం సాయిరాం సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాం. అనేకవిధాలుగా మా ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న కంచర్ల అచ్యుతరావు గారికి మేము ఎప్పడూ ఋణపడి వుంటాము. పార్టీలతో సంబంధం లేకుండా, ఆయన ఏ కార్యక్రమం చేసినా ఆయన వెంటే మేమంతా వుంటాము.



ఆరిలోవ పరిసరప్రాంతాలలో ఆయన కార్యక్రమాలు ఘనకీర్తిని సాధించాయి. ముఖ్యంగా ఉచిత మంచినీటి సరఫరా, ఉచిత బియ్యం పథకాలు, ప్రజల్లోకి బాగా వెళ్లాయి. పేద ప్రజల మనస్సుల్లో ఆయనకు ఓ మంచి స్థానం ఏర్పడింది. భవిష్యత్తులో ఆయన ఏ కార్యక్రమం చేసినా ప్రజలు ఆయన వెన్నంటి వుంటారు.

కె. ఉమా మహేశ్వరరావు, బ్యాంక్ ఎంప్లాయి, తోటగరువు



నేను ఆరిలోవ పరిసరప్రాంతాలకు చెందిన ఒక సెక్టార్‌కు అధ్యక్షుడిని. గత కొన్నాళ్ళుగా సాయిరాం సేవా సమితి వారి కార్యక్రమాలు చూస్తున్నాను. ఉచిత నీటి సరఫరా, ఉచిత బియ్యం పంపిణీ తదితర కార్యక్రమాలు అచ్యుతరావుగారు స్వంతనిధులతో ఘనంగా నిర్వహిస్తుండటం ఎంతో అభినందించదగ్గ విషయం. ఇటువంటి మంచి మనస్సున్న వ్యక్తి ఎటువంటి ప్రయత్నం చేసినా సహకరిస్తాం.



టి. అప్పారావు అనే నేను టి.డి.పి. సీనియర్ కార్యకర్తను. మేము ఓట్లు వేసి గెలిపించిన నాయకులు మాకు ఏ సహకారం అందించక పోయినా ... అచ్యుతరావు గారు ఏ పదవీ లేకపోయినా పేద ప్రజలకు అనేక కార్యక్రమాలు నిర్వహించడం మా ప్రాంత ప్రజలలో ఆయనకు ఓ మంచి స్థానాన్ని సంపాదించి పెట్టింది. ఇటువంటి మంచి మనసు గల వ్యక్తి భవిష్యత్‌లో ఏ కార్యక్రమం చేసినా ఆయన వెంట వుంటాం.

# ా కార్యక్రమాలపై ప్రజా స్పందన




మా పేద ప్రజలకు నెలకు 5 కేజీల బియ్యం ఇస్తూ ఎప్పుడు ఏ అవసరమై తలుపు తట్టినా రక్షున సహాయమందించే మంచి మనస్సు అచ్యుత రావు గారిది. ఈ విషయంలో మా ప్రాంత ప్రజలందరం సాయిరాం సేవాసమితి అచ్యుతరావు గారికి ఋణపడి వుంటాము. మంచినీటి ట్యాంకుల ద్వారా నీటిని ఉచితంగా సరఫరా చేస్తూ మా అందరికీ ఎంతో మేలు చేస్తున్నారు.




మా పిల్లలకు స్కూల్ యూనిఫారమ్‌లు అలానే నిరుపేద వృద్ధ మహిళలకు నెలకు 5 కేజీల బియ్యం ఉచితంగా ఇవ్వడం ద్వారా సాయిరాం సేవా సమితి వారు మా ఆరిలోవ ప్రాంతంలో మాకు ఎంతో సహకారాన్ని అందిస్తున్నారు. డబ్బున్నా ఖర్చు పెట్టడానికి ఎవరూ ముందుకు రాని ఈ రోజుల్లో తమ స్వంత నిధులతో అచ్యుతరావు గారు మాలాంటి వారికి ఎంతో సహాయాన్ని అందిస్తున్నారు.



బ్రాహ్మణోత్తముడనైన నేను ఎంతోమంది రాజకీయ నాయకులను చూసాను. ఏ స్వార్థమూ లేకుండా నిస్వార్థబుద్ధితో కంచర్ల అచ్యుత రావు గారు పేద ప్రజలకు చేసిన సేవ శ్లాఘనీయము. ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యైశ్వర్యాలు ప్రసాదించి, ఇంకా పేద ప్రజలకు విరివిగా సహాయం చేసే అవకాశం కల్పించవలసిందిగా నేను ముక్కోటి దేవతలకు ప్రార్థిస్తున్నాను.



నా శరీరం పూర్తిగా కాలిపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో వైద్య సహాయం అందక ఎన్నో బాధలు పడుతున్న నాకు కంచర్ల అచ్యుత రావు గారు దయతో పూర్తి వైద్యసహాయం అందించడానికి ముందుకు వచ్చారు. ఆయనకు నేను పూర్తిగా ఋణపడి వుంటాను. ఇటువంటి మంచి మనస్సు గల వ్యక్తి మాలాంటి పేద ప్రజలకు మరిన్ని మంచి కార్యక్రమాలు చేసేలా ఆయన్ని దేవుడు దీవించాలని కోరుకుంటున్నాను.




గత కొన్నాళ్ళుగా కంచర్ల అచ్యుతరావు గారి సేవా కార్యక్రమాలు మా ప్రాంతంలో ఎంతోమంది పేదలకు తోడ్పాటు నందిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు, వారి కాళ్ళపై వారు నిలబడటానికి అనేక కుటీర పరిశ్రమలు స్థాపించడానికై ఆయన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. చాలా సంతోషం. భవిష్యత్‌లో ఆయన ఏ కార్యక్రమం చేసినా ప్రజలంతా ఆయన వెంటే వుంటారు. - ఎస్.రామారావు



యాక్సిడెంటులో నా ఆరోగ్యం దెబ్బతినడంతో చికిత్స నిమిత్తం రూ॥5 లక్షలు అవసరమైన తరుణంలో మంచి మనస్సుతో కంచర్ల అచ్యుతరావు గారు ముందుకు వచ్చి నా చికిత్స నిమిత్తం రూ॥50 వేలు నాకు అందజేయడం జరిగింది. ఇటువంటి మంచి మనసు గల వ్యక్తి మరిన్ని కార్యక్రమాలు పేదలకు ఉపయోగపడేలా చేస్తూ ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. - బాలరాజు, కాంగ్రెస్ కార్యకర్త




మా పూరిపాక పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడంతో మా విన్నపాన్ని మన్నించి కంచర్ల అచ్యుతరావుగారు మేము ఇల్లు కట్టుకోవడానికి రేకులను అందజేసారు. సాయిరాం సేవాసమితి వారికి మా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాము.



అచ్యుతరావు గారు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు ఎంతో సహకారమందిస్తున్న విషయం మేము గుర్తించాం. మా జైలులో ఓ రిమాండు ఖైదీ బిడ్డను ప్రసవించగా వారు ఆ బిడ్డకు ఘనంగా బారసాలను నిర్వహించారు. అలానే ఖైదీలకు మంచినీటి వసతి నిమిత్తం మా విన్నపం మేరకు మంచినీటి బోరును, ఒక వాహనాన్ని సమకూర్చారు. వారిని అభినందిస్తున్నాం. - కేంద్ర కారాగార అధికారి.



హెచ్.బి.కాలనీ, సీతమ్మధార మెయిన్‌రోడ్డులో వున్న నా సీటు కవర్ల షాపు పూర్తిగా కాలిపోవడంతో నేను, నా కుటుంబం రోడ్డున పడ్డాము. అటువంటి పరిస్థితులలో అచ్యుతరావు గారు దయ తలచి కొత్త బడ్డీ, కావలసిన పనిముట్లు సమకూర్చారు. నేను, నా కుటుంబం సర్వదా ఆయనకు కృతజ్ఞులమై వుంటాము.



నా పేరు కుమారి. నేను ప్రతి నెలా సాయిరాం సేవా సమితి వారు అందిస్తున్న 5 కేజీల ఉచిత బియ్యాన్ని అందుకుంటున్నాను. అలానే ఆ సంస్థవారు అందించిన ఒక చీరను కూడా నేను పొందడం జరిగింది. వాళ్ళు టాంకు ద్వారా అందిస్తున్న నీళ్ళు మాకు ఎంతో ఉపయోగ పడుతుంది. నీటి కోసం మహిళలు పడుతున్న బాధలు గుర్తించి అచ్యుతరావుగారు ప్రవేశపెట్టిన నీటి పథకం చాలా బాగుంది.



ఈ మధ్యకాలంలో ఆరిలోవ పరిసర ప్రాంతాలలో సేవాభావం కలిగి నిరుపేద ప్రజలకు ఉచిత బియ్యం, ఉచిత మంచినీటి పథకం, మహిళలకు స్వయం ఉపాధి పథకమైన 'చేయూత' ఇలా అనేక కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు మంచి చేస్తున్న సాయిరాం సేవా సమితి వారు నిజంగా అభినందనీయులు.

- ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, బాలాజీనగర్



మా స్కూలులోని చదువుకుంటున్న పేద విద్యార్థులకు కంచర్ల అచ్యుతరావు గారు చాలా విధాలుగా ఆర్థిక సహాయం చేస్తున్నారు. ముఖ్యంగా ఆరిలోవ పరిసర ప్రాంతాలలో ఆయన ప్రారంభించిన ఉచిత బియ్యం పథకం ఘన కీర్తిని సాధించింది. సేవాభావం వున్న ఇటువంటివారు రాజకీయాలలోకి వస్తే ప్రజలకు ఇంకా మంచి జరుగుతుంది. - రమేష్, ప్రిన్సిపాల్, బాసర కాలేజ



నా పేరు ఎస్.కె.బాబ్జి. మా యిల్లు పూర్తిగా శిధిలావస్థకు చేరిపోవడంతో పరిస్థితి ఏమిటా అని దిగులు పడుతున్న సమయంలో కంచర్ల అచ్యుతరావుగారు దయ తలచి మాకు ఒక పూరింటిని నిర్మించి ఇచ్చారు. అలానే మా అమ్మకు వైద్య సహాయాన్ని కూడా అందిస్తున్నారు. వారికి మేము సర్వదా కృతజ్ఞులం.



ఒ.లక్ష్మి, ఒ.అప్పారావు అనే మేము ఆరిలోవ పరిసర ప్రాంతంలో జీవిస్తున్నాము. ఈమధ్య మా పాప ప్రమాదవశాత్తు గోతిలో పడి మరణించడం, మాకు యాక్సిడెంట్ జరగడం వంటి ఎంతో బాధాకరమైన సంఘటనలు జరిగినప్పుడు నేనున్నానంటూ అచ్యుతరావు గారు ముందుకు వచ్చి మమ్మల్ని ఆదుకుని ఎంతో ఆర్థికంగా, మానసికంగా మాకు ఎంతో సహకారమందించారు.



మా ఆలయ అభివృద్ధికి, ఇతర కార్యక్రమాలకు అచ్యుతరావు గారు సుమారు లక్ష రూ॥ల వరకు ఖర్చుచేయడం జరిగింది. పూజారి గారి ఇద్దరి పిల్లల విద్యాఖర్చును భరిస్తున్నారు. మహానుభావుడు భవిష్యత్‌లో ఏ కార్యక్రమం చేసినా పూర్తిగా సహకారం అందిస్తాం.

- శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త, వేణుగోపాల స్వామి ఆలయం